


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

మనం ధర్మాన్ని పరిరక్షిస్తే ధర్మం మనల్ని కాపాడుతుంది. ప్రపంచలో తెలుగుజాతికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. నేడు 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజలు నేడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేను కష్టకాలంలో ఉన్న ప్పుడు ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రజలే కాకుండా, దేశ విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజానీకం మద్దతుగా నిలిచారు. న్యాయం కోసం ధర్మం కోసం ప్రజలు పోరాడారు. ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నారు. నాకోసం వారు నమ్ముకున్న దేవుళ్లను ప్రార్థించారు. ఎంతోమంది ఇప్పటికీ ప్రార్థనలు చేస్తూనే ఉన్నారు. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



సుప్రీంలో అమరావతి కేసుల విచారణ ఏప్రిల్‌కు వాయిదా 6

సీమకు వైఎస్, జగన్ చేసింది శూన్యం: కాలవ 7

రసవత్తరంగా రెండో టెస్ట్ 8


# పంచాయతీల సర్వహక్కులు పునరుద్ధరిస్తాం

- సర్పంచ్‌ల గౌరవ వేతనం రూ.10 వేలకు పెంపు
- పెండింగ్ బిల్లులన్నీ అధికారంలోకి వచ్చాక మూడు నెలల్లో వడ్డీతో చెల్లింపు
- పంచాయతీరాజ్ ప్రజాప్రతినిధులకు విధులు, నిధులు, గౌరవం తిరిగి కల్పిస్తాం
- రాష్ట్ర స్థాయి సదస్సులో పంచాయతీ రాజ్ డిక్లరేషన్‌ను ప్రకటించిన చంద్రబాబు
- హాజరైన అన్ని పార్టీల పంచాయతీరాజ్ ప్రజాప్రతినిధులు

2



తన కుటుంబంలో తానే చిచ్చు పెట్టుకుని

## మాపై నిందలా?

సీఎం జగన్‌రెడ్డి నోరు తెరిస్తే అబద్ధాలేనని చంద్రబాబు అన్నారు. ఆయన కుటుంబంలో తామేదో చిచ్చు పెట్టినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నాడన్నారు. వారి కుటుంబంలో ఆయనే చిచ్చు పెట్టుకొని తమపై నిందలు వేస్తున్నాడని తప్పుబట్టారు. మొదట జగనన్న వదిలిన బాణం అంటూ షర్మిల పాదయాత్ర చేసిందని, ఇప్పుడు రివర్స్ బాణంలా వస్తోందని, దీనికి జగనే కారణమన్నారు. కానీ జగనేమో తమపైన నిందలు వేస్తున్నాడని, వారి కుంటుంబంలో తామెందుకు చిచ్చు పెడతామన్నారు. సర్పంచ్‌లకు మూడేళ్ల సమయం అయిపోయినా మరో రెండేళ్ల సమయం మిగిలి ఉందని, ఈ సమయంలోనైనా మీకు విధులు, నిధులు, ఆత్మగౌరవం కోసం టీడీపీ-జనసేన ప్రభుత్వ ఏర్పాటుకు తోడ్పడాలని, ప్రజలందరికీ జగన్‌రెడ్డి చేసిన విధ్వంసాన్ని తెలియజెప్పాలని కోరారు.

## రాష్ట్రానికి జగనే పెద్ద అరిష్టం

### రాజకీయాలను జగన్ అపవిత్రం చేశాడు: చంద్రబాబు

- జగన్ రాజధాని మార్చలేడు.. విశాఖ పోలేదని వ్యాఖ్య
- టీడీపీలో చేరిన వైసీపీ సీనియర్ నేతలు సీ రామచంద్రయ్య, ద్వారకానాథ్‌రెడ్డి, దాడి వీరభద్రరావు

4



## బాధిత కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ

- ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చెక్కు అందజేత
- ఏ కష్టమొచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా



3

## టీడీపీ తలుపులు తెరిస్తే వైసీపీలో ఒక్కరూ మిగలరు: అచ్చెన్నాయుడు



5

దళిత మైనర్ బాలిక గ్యాంగ్ రేప్ ఘటనపై..

### ముఖ్యమంత్రి సిగ్గుతో తలదించుకోవాలి: వర్ల

6

### నీ కుటుంబాన్ని వేరేవాళ్లు చీల్చారని నీ తల్లి, చెల్లితో చెప్పించగలవా

జగన్‌కు కళా వెంకట్రావు సూటిప్రశ్న

5

### జగన్‌రెడ్డి తొత్తుగా మారిన ఎస్టీ కమిషన్‌ను భర్తరఫ్ చేయాలి

- ధారు నాయక్

6

## జగన్ పాలనలో గిరిజనులపై ఉక్కుపాదం

- హత్యలు, అత్యాచారాలను అడ్డుకోవడంలో ఘోరవైఫల్యం
- గిరిజన కార్పొరేషన్ నిర్వీర్యంతో తీరనిద్రోహం




3

• జగన్‌రెడ్డి మాటలు - నీటిమీద రాతలు - 5

## బాధిత కుటుంబాలకు
# భువనేశ్వరి పరామర్శ

- ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందజేత
- ఏ కష్టమొచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా



విజయనగరం: విజయనగరం జిల్లాలో బుధవారం టీడీపీ అధినేత నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటన సాగింది. తొలుత భువనేశ్వరి విజయనగరం 29వ వార్డులో టీడీపీ కార్యకర్త కోరాడ అప్పారావు కుటుంబాన్ని పరామర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక కోరాడ అప్పారావు గత ఏడాది గుండెపోటుతో మరణించడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. బాధిత కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అప్పారావు భార్య పద్మావతి, కుమారుడు జయంత్ సాయిలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి రూ.3 లక్షల చెక్కును అందించి..కుటుంబానికి తెలుగుదేశంపార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. భువనేశ్వరితో పాటు పార్టీ నేతలు కూడా బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు.

### పైడియ్య కుటుంబానికి పరామర్శ

అనంతరం బొబ్బిలి నియోజకవర్గం, తెర్లం మండలం, పెరుమల్లి గ్రామంలో టీడీపీ సీనియర్ కార్యకర్త మైలేపల్లి పైడియ్య(50) కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. పైడియ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో మనసొంతపానికి గురైన పైడియ్య గత ఏడాది అక్టోబర్ 2న మరణించాడు. పైడియ్య కుమారుడు రాంబాబు, కోడలు భారతితో భువనేశ్వరి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కుటుంబ పెద్దను కోల్పోయామని వారు వాపోయారు. టీడీపీ స్థాపించిన నాటి నుండి పైడియ్య టీడీపీ జెండాను తప్ప మరే ఇతర జెండా పట్టలేదని వివరించారు. కుటుంబ పెద్దను కోల్పోయిన బాధిత కుటుంబానికి పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని భువనేశ్వరి హామీ ఇచ్చారు. రూ.3లక్షల చెక్కును ఇచ్చి ఆర్థిక సాయం అందించారు. పైడియ్య కుమారుడు తమ ఇల్లు పాడైపోయిందని, కొత్త ఇల్లు కట్టించుకునేందుకు సాయమందించాలని భువనేశ్వరిని కోరారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా ప్రభుత్వ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తెర్లం మండలం కార్యకర్తలు పెద్దఎత్తున పైడియ్య ఇంటి వద్దకు చేరుకుని భువనేశ్వరి చేస్తున్న నిజం గెలవాలి కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు.

### అప్పారావు కుటుంబానికి అండగా భువనమ్మ

తెర్లం మండలంలోనే మోదుగువలస పంచాయతీ, చీకటిపేట గ్రామంలో టీడీపీ అధినేత అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మరణించిన పార్టీ కార్యకర్త గులిపల్లి అప్పారావు కుటుంబానికి నారా భువనేశ్వరి అండగా నిలిచారు. తాము అభిమానించే నేతకు జరిగిన అన్యాయాన్ని జీర్ణించుకోలేక గుండెపోటుతో గత ఏడాది సెప్టెంబర్ 9న మరణించడం బాధాకరమన్నారు. అప్పారావు చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. టీడీపీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా నిలబడుతుందని అప్పారావు కుటుంబానికి తెలిపారు.అప్పారావు భార్య పైడాలమ్మ, కుమారులు సత్యనారాయణ, రామారావు, నాయుడు, కుటుంబ సభ్యులు సీహెచ్ సింహాచలం భువనమ్మతో మాట్లాడుతూ... తమ తండ్రి 1983 నుండి టీడీపీ కార్యకర్తగానే కొనసాగి కన్నుమూశారని తెలిపారు. తాము కూడా ఊహ తెలిసిన నాటి నుండి పార్టీకి విధేయులుగా ఉన్నామని వివరించారు. వైసీపీ మూకలు తమను ఎన్నో విధాలుగా ఇబ్బందులు పెడుతున్నాయని, ఆటుపోటులను ఎదుర్కొంటూ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్నామన్నారు. పార్టీని 2024లో అధికారంలోకి తీసుకొచ్చేందుకు మరింత కృషిచేయాలని భువనమ్మ కోరారు. వృద్ధాప్యంలో భర్తను కోల్పోయిన పైడాలమ్మకు రూ.3లక్షల చెక్కును అందించి మీకు మేమున్నాం.. ధైర్యంగా ఉండండి అని భరోసా ఇచ్చారు.









## జగన్ పాలనలో
# గిరిజనులపై ఉక్కుపాదం

### హత్యలు, అత్యాచారాలను అడ్డుకోవడంలో ఘోరవైఫల్యం

### గిరిజన కార్పొరేషన్ నిర్వీర్యంతో తీరనిద్రోహం

## జగన్‌రెడ్డి మాటలు - నీటిమీద రాతలు - 5

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక గిరిజన సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. గిరిజనుల సంక్షేమానికి ఖర్చుచేయాల్సిన రూ.5400 కోట్ల సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించి తీరని అన్యా యం చేశారు. గిరిజన కార్పొరేషన్‌కు నిధులు ఇవ్వ కుండా పూర్తిగా నిర్వీర్యం చేసి గిరిజన యువత ఉపాధి ని దెబ్బకొట్టారు. గత నాలుగున్నరేళ్లుగా 1725 మందిపై దాడులు, 63 మంది గిరిజనులను హత్య చేస్తే వైసిపి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు యినా లేదు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా గిరిజనుల భయాందోళనలతో బిక్కు బిక్కుమంటూ బతుకుబండి లాగుతున్నారు. ఒంగోలులో మోటా నవీన్ అనే గిరిజన యువకుడిపై మూత్రం పోసి దారుణంగా అవమానించారు. సకిరేకల్లు శివాపురం తండాకు చెందిన గిరిజన మహిళ మంత్రీబాయిని వైసీపీ నేత శ్రీనివాసరెడ్డి అత్యంత అమానుషంగా ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేశాడు. మోపిదేవి మండలం కే.కొత్తపాలెంలో వైసీపీ నాయకుడు అమాయకులైన యానాదులపై దాడి చేసి అక్రమ కేసులు బనాయించారు. కర్నూలులో భర్త కళ్లెదుటే గిరిజన ఆడబిడ్డపై గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు. వీటన్నింటినీ పరిశీలిస్తే గిరిజనులపై దాడులను ప్రభు త్వమే ప్రోత్సహిస్తున్నట్లు స్పష్టమవుతోంది. అధికారపార్టీ రౌడీ మూకలు గిరిజనులపై దమన కాండ సాగిస్తున్నా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద విద్యార్థులను విద్యకు దూరం చేసేలా వ్యవహరి స్తున్నారు. నాలుగున్నరేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీచేయలేదు. కరోనా సమయంలో ఉపా ధ్యాయులను మద్యం షాపులవద్ద కాపలాపెట్టి గురువుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. విధ్వంసక పాలనలో సాగునీటి రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. అనాలోచిత విధానాలతో పోలవరాన్ని గోదాట్లో కలిపేశారు.




| క్రసం. | జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ | అమలు స్థితి |
|---|---|---|
| | **గిరిజన సంక్షేమం** | |
| 101. | ఎస్టీ సబ్‌ప్లాన్‌ను పారదర్శకంగా అమలు చేస్తా | అమలు కాలేదు |
| 102. | నామినేటెడ్ పదవుల్లో ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం తీసుకొస్తా | అమలు కాలేదు |
| 103. | నామినేటెడ్ పనుల్లో ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం తీసుకొస్తా | అమలు కాలేదు |
| 104. | 45 సంవత్సరాలు నిండిన ప్రతి ఎస్టీ, అక్కలకు రూ.75వేలు ఇస్తా | పాక్షికంగా అమలు |
| 105. | ప్రమాద వశాత్తు మరణించిన ఎస్టీలకు రూ.5లక్షల బీమా కల్పిస్తా | అమలు కాలేదు |
| 106. | ఎస్టీలకు భూ పంపిణీ చేస్తా | అమలు కాలేదు |
| 107. | ఎస్టీల భూముల్లో ఉచితంగా బోరు వేయించి ఇస్తా | అమలు కాలేదు |
| 108. | ఎస్టీ చెల్లెమ్మల వివాహానికి పెళ్లికానుకగా లక్ష రూపాయలు ఇస్తా | పాక్షికంగా అమలు |
| 109. | గిరిజన తండాలలో ప్రతి ఇంటికీ 200 యూనిట్‌ల వరకు ఉచిత విద్యుత్ | పాక్షికంగా అమలు |
| 110. | గిరిజనులకు ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేసి ప్రత్యేకంగా యూనివర్సిటీ | అమలైంది |
| 111. | గిరిజనులకు మెడికల్ కాలేజ్ ఏర్పాటు | పాక్షికంగా అమలు |
| 112. | గిరిజనులకు ఇంజినీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేస్తా | పాక్షికంగా అమలు |
| 113. | 500మంది జనాభా ఉన్న ప్రతి తండాను, గూడెంను పంచాయతీగా మారుస్తా | అమలు కాలేదు |
| 114. | ప్రతి ఐటీడీఏ పరిధిలోనూ ఒక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తా | అమలు కాలేదు |
| 115. | పోడు భూములను సాగుచేసుకునే గిరిజన రైతులకు యాజమాన్య హక్కు కల్పిస్తా | అమలు కాలేదు |
| 116. | పట్టా భూములతో సమానంగా అసైన్డ్ భూములకు పరిహారం ఇస్తా | అమలు కాలేదు |
| 117. | అసైన్డ్ భూములకు పట్టా భూములకు ఇచ్చే పరిహారం కంటే 10శాతం ఎక్కువ ఇచ్చేలా చట్టం | అమలు కాలేదు |
| | **విద్యారంగం** | |
| 118. | అధికారంలోకి రాగానే ప్రభుత్వ స్కూళ్ల ముఖచిత్రాలను ప్రజలకు చూపుతా | పాక్షికంగా అమలు |
| 119. | రెండేళ్లలో వాటి దశ, దిశ మార్చి.. మరలా ప్రజల ముందుంచుతా | పాక్షికంగా అమలు |
| 120. | ప్రతి స్కూల్‌లోనూ ఇంగ్లిష్ మీడియాం ప్రవేశపెడతా | పాక్షికంగా అమలు |
| 121. | మాతృభాషకు తగిన ప్రాధాన్యం ఇచ్చేందుకు తెలుగు సబ్జెక్టును తప్పనిసరి చేస్తా | అమలు కాలేదు |
| 122. | పుస్తకాలు, యూనిఫాంలు సరైన సమయానికి ఇస్తా | పాక్షికంగా అమలు |
| 123. | మధ్యాహ్న భోజన నాణ్యత పెంచుతా | అమలు కాలేదు |
| 124. | అవసరమైన మేరకు టీచర్ల ఉద్యోగాల భర్తీ చేస్తా | అమలు కాలేదు |
| 125. | ఇంజనీరింగ్, డిగ్రీలో కోర్సులను అప్ గ్రేడ్ చేసి నైపుణ్య ప్రమాణాలు పెంచుతా | అమలు కాలేదు |
| 126. | ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల ఫీజులు, ప్రమాణాల పరిశీలన, టీచర్ల స్థితిగతుల పరిశీలనకు కమిషన్ ఏర్పాటు చేస్తా | అమలు కాలేదు |
| 127. | వారంరోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తా | అమలు కాలేదు |
| | **జర్నలిస్టుల సంక్షేమం** | |
| 128. | జర్నలిస్టులకు అయా ప్రాంతాలలో ఇంటి స్థలాలు ఏర్పాటు చేస్తా | అమలు కాలేదు |
| | **సాగునీటి రంగం** | |
| 129. | జలయజ్ఞంతో రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందిస్తా | అమలు కాలేదు |
| 130. | పోలవరం యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేస్తాం. | అమలు కాలేదు |
| 131. | పూల సుబ్బయ్య - వెలిగొండ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేస్తాం. | అమలు కాలేదు |
| 132. | రక్షిత మంచినీరు - సాగునీరు కల నిజం చేస్తాం. | అమలు కాలేదు |
| 133. | జలకళను తీసుకొస్తాం. | అమలు కాలేదు |
| 134. | చెరువులను పునరుద్ధరిస్తాం. | అమలు కాలేదు |

# రాష్ట్రానికి జగనే పెద్ద అరిష్టం

## రాజకీయాలను జగన్ అపవిత్రం చేశాడు: చంద్రబాబు

- జగన్ రాజధాని మార్చలేడు.. విశాఖ పోలేడని వ్యాఖ్య
- టీడీపీలో చేరిన వైసీపీ సీనియర్ నేతలు సీ రామచంద్రయ్య, ద్వారకానాథ్‌రెడ్డి, దాడి వీరభద్రరావు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు సమక్షంలో చేరిక
- అనంతపురం, బాపట్ల, చీరాల, పార్వతీపురం నియోజకవర్గాల నుండి పలువురు పార్టీలోకి రాక
- అందరినీ సాదరంగా ఆహ్వానించిన టీడీపీ అధినేత



అమరావతి: రాష్ట్రానికి జగనే పెద్ద అరిష్టమని, వైసీపీ నేతలు రాక్షసుల మాదిరిగా రాష్ట్రాన్ని దోచుకున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. జగన్ రాజకీయాల్లో లేకుండా ఉంటే రాష్ట్రంలో ఇంతటి విధ్వంసం జరిగేది కాదన్నారు. పోలవరం ప్రాజెక్టును, రాజధాని అమరావతిని నాశనం చేశాడని దయ్యబట్టారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి అన్నమాటే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలను జగన్ అపవిత్రం చేశాడన్నారు. గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజల కోసం 5ఏళ్లు కష్టపడతారు..కానీ వైసీపీ ఎమ్మెల్యేలు మాత్రం సొంతప్రయోజనాలు చూసుకుని, రాష్ట్రాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. వైసీపీ ఎమ్మెల్సీ సీ రామచంద్రయ్య,రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు దాడి వీరభద్రరావు, ఆయన తనయులు దాడి రత్నాకర్, దాడి జైవీర్, బాపట్ల జిల్లా, కర్లపాలెం జడ్పీటీసీ పిట్ల వేణు గోపాల్‌రెడ్డి, అనంతపురంనకు చెందిన డాక్టర్ కే రాజీవ్‌రెడ్డితో పాటు పలువురు ముస్లిం నేతలు బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి చంద్రబాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... మరో వంద రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు అయిపోతాయి.. 45 ఏళ్లుగా నేను రాజకీయాల్లో ఉన్నా. 1978లో మొదటి సారి ఎమ్మెల్యే అయ్యాను. ఎంతోమంది సీఎంలను చూశానుగానీ జగన్ లాంటి దారుణమైన ముఖ్యమంత్రిని నా జీవితంలో ఎప్పుడూ చూడలేదన్నారు.

### రాష్ట్రంలో ఎక్కడ చూసినా దందాలు, దోపిడీలే

జగన్ సీఎం అయ్యాక రూ.12లక్షల కోట్లు అప్పులు చేశారు.. 75ఏళ్లుగా అభివృద్ధి చేసిన వ్యవస్థలను జగన్ విధ్వంసం చేశాడు.రాష్ట్రంలో రోడ్లు,వ్యవసాయం,విద్య, వైద్యం అన్నీ దెబ్బతిన్నాయి. వైసీపీ నేతల అవినీతి, అక్రమాలపై ఎవరు మాట్లాడినా దాడులుచేసి కేసులు పెట్టారు. ఎక్కడ చూసినా దందాలు, దోపిడీలే. ప్రజలు అసహ్యించుకుంటుంటే జగన్ కొత్తగా ఆలోచించి ఎమ్మెల్యేలను మార్చుతున్నాడు. ఐదేళ్లుగా మీ ఎమ్మెల్యేలు తప్పు చేసి,ప్రజల మద్దతుకోల్పోతే నీ ఇంటెలిజెన్స్ ఏమి చేసింది? తప్పు చేసిన ఎమ్మెల్యేలను ఎప్పుడైనా పిలిచి మాట్లాడారా? ఇది తప్పు అని చెప్పారా? వాళ్లకు దొరికింది వాళ్లు దోచుకున్నారు. నువ్వుచేసిన సర్వేలో నువ్వేవద్దు.. లాభం లేదని ప్రజలు అనుకుంటున్నారు జగన్. పరిశ్రమలు తరిమేశారు. రోడ్లన్నీ పాడైపోయాయి. ఏ ప్రాజెక్టూ పూర్తి చేయలేదు.. విపరీతంగా అప్పులు చేశాడు. ఇష్టారీతిన అవినీతి చేసి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. జగన్ రాజకీయాలను అపవిత్రం చేశాడు. మంచి, చెడుకు తేడా తెలియని వ్యక్తి జగన్. రాష్ట్రాన్ని జగన్ గందరగోళంలోకి నెట్టారు.వ్యవస్థలు సక్రమంగా ఉండి.. నడిపించే వ్యక్తులు సమర్థులుగా ఉంటే దాని ఫలితాలు సామాన్యులకు దక్కుతాయని చంద్రబాబు అన్నారు.

### టీడీపీ ప్రవేశపెట్టిన వంద సంక్షేమ పథకాలు రద్దు

స్కూలు బిల్డింగులకు రంగులు వేయడం అభివృద్ధి కాదు... చదువుకున్న విద్యార్థి మేధావి అయి, మంచి ఉద్యోగం సాధిస్తే అది నిజమైన అభివృద్ధి. పైపైన రంగులు రుద్ది అదే అభివృద్ధి అని చెప్తున్నారు. సంక్షేమ కార్యక్రమాలు టీడీపీ కూడా ఇచ్చింది.. మేం ప్రవేశపెట్టిన 100 సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసింది. స్కాలర్ షిప్‌లు టీడీపీ హయాంలో 16 లక్షల మందికి ఇస్తే.. దానికి విద్యాదీవెన అని పేరు పెట్టి 10 లక్షలకు కుదించి బటన్ నొక్కుతూ సొంత పత్రికకు జగన్ ప్రకటనలిచ్చుకుంటున్నాడు. చదువు కోవాలనుకునే ప్రతి విద్యార్థికీ విదేశాల్లోనూ చదువుకునే అవకాశం కల్పిస్తేనే నిజమైన విద్యాభి వృద్ధి.. అదే టీడీపీ చేసి చూపింది. విదేశీ విద్య కింద ఒక్కో విద్యార్థికి రూ.15 లక్షలు ఆర్థిక సాయం అందించాం. ఓటమి భయంతో జగన్ తనపార్టీ ఎమ్మెల్యేలను భయంకరంగా మార్చుతున్నారు. నా జీవితంలో ఇంతలా మార్పులు వినలేదు.. చూడలేదు. రాజకీయాల్లోకి వచ్చేది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి.. జవాబు దారీతనం తీసుకు రావడానికి.ప్రజాప్రతినిధి అనేవాడు ప్రజల్ని లీడ్ చేయాలి. పుచ్చలపల్లి సుందరయ్యను ప్రజలు ఇప్పుడూ గుర్తుంచుకుంటున్నారని చంద్రబాబు అన్నారు.

### రాజకీయాలకు నూతన నిర్వచనం నేర్పిన వ్యక్తి ఎన్టీఆర్

తెలుగుజాతి బతికున్నంతకాలం గుర్తుండే వ్యక్తి ఎన్టీఆర్. 60 ఏళ్ల వయసు తర్వాత ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన జీవితం ఒక ఆదర్శం. పదవి, డబ్బులు కోసం ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రాలేదు. తనను ఆదరించిన ప్రజలకు సేవ చేయాలని, నీతివంతమైన రాజకీయం చేయాలని వచ్చి రాజకీయాలకే నూతన నిర్వచనం నేర్పించారు ఎన్టీఆర్. అభివృద్ధి-సంక్షేమాన్ని పద్ధతి ప్రకారం నడిపించారు. ఇప్పుడు జగన్ తానే సీఎంగా శాశ్వతంగా ఉంటాడనుకున్నాడు. రిషికొండ లాంటి చారిత్రక కొండను తవ్వేసి,ప్యాలెస్ కట్టేశాడు. రూ.500 కోట్లు పెట్టి ప్యాలెస్ కట్టుకోవటాన్ని ఏ విధంగా సమర్థించుకుంటావు? మా ఇంటికి వంద గజాల చిన్న రోడ్డు వేస్తే ప్రతి రోజూ విమర్శించిన వ్యక్తి...తన ఇంటికి 4 లైన్ల రోడ్లు వేసుకున్నాడు. రాజధాని విశాఖ తీసుకెళ్తానంటే కోర్టులు కూడా మొట్టికాయలు వేశాయి. అమరావతి అంశాన్ని ఏప్రిల్‌లో వింటామని సుప్రీంకోర్టు చెప్పింది.. అప్పటికి జగన్ ఉండరు.. మళ్లీ టీడీపీనే వస్తుంది. నువ్వు రాజధాని మార్చలేవు.. విశాఖ పోలేవు. కానీ రాజధాని పేరుతో విశాఖ ప్రజలను మోసం చేశావు. సాధ్యం కాదని తెలిసి కూడా వందల కోట్లు లాయర్లకు విచ్చలవిడిగా డబ్బులిచ్చి దుర్వినియోగం చేశాడని చంద్రబాబు మండిపడ్డారు.

### నా ఎస్సీ, నా ఎస్టీలు అంటూ... వారినే మార్చేస్తున్నాడు

ఎమ్మెల్యేల్లో మొన్న 11 మందిని, నిన్న 27 మందిని మార్చాడు. నా బీసీలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా మైనారిటీలు అంటాడు..కానీ వారినే మార్చాడు. నేను పుల్లను నిలబెట్టినా గెలుస్తారు అన్నావ్ కదా...మరి ఇప్పుడున్నవాళ్లను పెట్టి ఎందుకు గెలిపించలేవు? సీఎం పదవి కోసం నేను ప్రయత్నం చేయడం లేదు. టీడీపీ-జనసేన అధికారం కోసం ప్రయత్నం చేయడం లేదు. రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం పోరాటం చేస్తున్నాం. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలొచ్చే పరిస్థితి లేదు. పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రానికి ఎవరన్నా రావాలన్నా భయపడిపోతున్నారు. ఆస్తులను రాసిస్తావా లేదా అని మెడపై కత్తిపెట్టి రాయించుకుంటున్నారు. విశాఖలో యువతిపై 11మంది గ్యాంగ్ రేప్‌నకు పాల్పడ్డారు.. అసలురాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా.? శాంతి భద్రతల గురించి సీఎం పట్టించుకుంటున్నాడా.? నేను సీఎంగా ఉన్నప్పుడు పిడుగురాళ్లలో అత్యాచారం జరిగితే టాస్క్‌ఫోర్స్ కమిటీ వేసి నిందితుడు భూమ్మీద ఎక్కడున్నా పట్టుకురమ్మంటే.. విషయం తెలుసుకున్న నిందితుడు ఉరేసుకుని చనిపోయాడు. పాలకులు సమర్థులుగా ఉంటే మిగిలిన వాళ్లు ఒళ్లు దగ్గర పెట్టుకుని పని చేస్తారు. డ్రగ్స్ గురించి మాట్లాడితే విమర్శలు చేస్తారా అని టీడీపీ కార్యాలయంపై దాడి చేశారని చంద్రబాబు విమర్శించారు.

### చూస్తూ కూర్చుంటే రాష్ట్రంలో ఏమీ మిగలదు

రాష్ట్రంలో పండిన గంజాయి పక్క రాష్ట్రాలకు వెళ్లడంతో వాళ్లూ ఏపీని తిడుతున్నారు. బాధ్యత కలిగిన నాయకులందరూ ఆలోచించాలి. మనం చూస్తూ కూర్చుంటే రాష్ట్రంలో ఏమీ మిగలదు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఈ నెల 5వ తేదీ నుండి రా.. కదలిరా కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను. ప్రజలకు ఏమి చేస్తానో చెప్పేందుకు 25 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో పర్యటిస్తా.రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన వ్యక్తి పట్లజాగ్రత్తగా ఉండాలి. అంగన్వాడీ, ఆశావర్కర్లు, పారిశుధ్య కార్మికులు, గురుకులాల సిబ్బంది రోడ్లపైకి వస్తే వాళ్లని బెదిరిస్తున్నారు. న్యాయమైన కోరికల కోసం ఆందోళన చేస్తే సమర్థిస్తాం.. వాటిని పరిష్కరించేందుకు ముందు కొస్తాం అని చంద్రబాబు నాయుడు అన్నారు. అంతకముందు చీరాలకు చెందిన మాజీ క్రీడా అధికారి సక్కుల అర్జున రావు, హైకోర్టు న్యాయవాది సింగయ్య గౌడ్, పార్వతీపురం నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లతో మరికొందరు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందిరినీ చంద్రబాబు నాయుడు పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్,ఉండవల్లి శ్రీదేవి, మాజీ ఎమ్మెల్యేలు, పీలా గోవింద్, ప్రభాకర్‌చౌదరి, లింగారెడ్డి, యరపతినేని శ్రీనివాస్, కాల్వ శ్రీనివాసులు, పుట్టా సుధాకర్ యాదవ్, చీరాల ఇంఛార్జ్ మాలకొండయ్య యాదవ్, నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, చల్లా రామచంద్రారెడ్డి, శ్రీరామ్ చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.







చైతన్యరథం

# టీడీపీ తలుపులు తెరిస్తే వైసీపీలో ఒక్కరూ మిగలరు: అచ్చెన్నాయుడు



అమరావతి: పార్టీపైన, చంద్రబాబుపైన అచంచలమైన విశ్వాసంతో అనేకమంది తెలుగుదేశంపార్టీలో చేరారు, చేరుతున్నారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సీ రామచంద్రయ్య, దాడి వీరభద్రయ్య, గడికోట ద్వారకానాథరెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు అనేకమంది పార్టీలో చేరారు. బాపట్ల నుండి కూడా అనేకమంది నాయకులు పార్టీలో చేరారు. వారందరికీ స్వాగతం పలుకుతున్నాం. రాజకీయాలు శాశ్వతం కాదు, ప్రభుత్వాలు శాశ్వతం కాదు, శాశ్వతంగా ఉండాల్సిన వారు ప్రజలే. సైకో జగన్ రెడ్డి నాయకత్వంలో 5కోట్ల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తెలుగు ప్రజలందరికీ, ఈ రాష్ట్ర పౌరులందరికీ సరైన నాయకత్వం అవసరం. రేపు జరగబోయేది జగన్‌కు, ప్రజలకు జరుగుతున్న యుద్ధం. జగన్ పాలనలో 5కోట్ల మంది ఆంధ్రులు ఇబ్బంది పడుతున్నారు. జగన్‌కు 5 సంవత్సరాలు అవకాశం వస్తే రాష్ట్రంలో చిచ్చు పెడుతున్నారు. ఏ వర్గంవారు, ఏ జాతివారు ఆనందంగా లేరు. ప్రతి ఒక్కరికి అన్యాయం జరుగుతోంది. జగన్ వల్ల రాష్ట్రం దివాళాగా మారింది. రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలనే ధ్యేయంలో చంద్రబాబునాయుడు ఉన్నారు. నూటికి నూరుశాతం మంచి పాలన వస్తుంది. 160 స్థానాలతో టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తుంది. కష్టపడినవారికి ఫలితం ఉంటుంది. టీడీపీ తలుపులు తెరిస్తే వైసీపీలో ఒక్కరు కూడా మిగలరు. వైసీపీని ఓడించడం అనేది ఈ సరికే జరిగిపోయింది. మళ్లీ జగన్ లాంటి దుర్మార్గుడు రాజకీయాల్లోకి రాకుండా చూడాలి. రాష్ట్రంలో దుర్మార్గపు పాలన కనపడకుండా చేయాలి. అందరం అందుకు కృషి చేద్దాం. అందుకు టీడీపీ ఇన్‌ఛార్జులందరి సహకారం అవసరమని అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు.

### టీడీపీ జనసేన కూటమికి 150 సీట్లు: దాడి వీరభద్రరావు



తెలుగుదేశం, జనసేన కూటమికి 175కి 150 ఖచ్చితంగా వస్తాయని టీడీపీలో చేరిన మాజీమంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. అవతల పార్టీకి పాతిక సీట్లు వదిలేద్దాం. ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో 150 సీట్లు సాధించి తీరుతాం. రాజకీయ ప్రభంజనం నడుస్తోంది. మన బతుకులు నాశనం చేసిన వైసీపీకి తగిన బుద్ధి చెబుదాం. ప్రజల్ని బిక్షగాళ్లల్లా చేస్తున్నారు. ఇటువంటి పాలన మాకు వద్దు. ఇలాంటి దుష్ట పరిపాలన గురించి కనీ వినీ ఎరగలేదు. ఏ మాత్రం ఏమరిపాటుకు లోను కాకుండా కనురెప్ప కూడా వేయకుండా పనిచేయాలి. దేశ రాజకీయాలు,రాష్ట్ర రాజకీయాల్ని దశాబ్దాల పాటు చంద్రబాబు నడిపిన సందర్భాలున్నాయి. జగన్ హయాంలో ఎదురించి ప్రశ్నించినవారిపై తప్పుడు కేసులు పెట్టారు. నిజాయితీకి మారుపేరు చంద్రబాబునాయుడు. పారదర్శకంగా ప్రభుత్వం ఉండాలనుకునే వ్యక్తి చంద్రబాబు. చంద్రబాబు, లోకేష్‌లు జనాలలోకి వెళ్లి మాట్లాడుతుంటే జగన్ సహించలేకున్నారు. చంద్రబాబు, లోకేష్ ఇద్దరి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందాలి. చంద్రబాబునాయుడుకి అందరూ అండగా నిలబడాలి. తప్పనిసరిగా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుందామని దాడి పిలుపు ఇచ్చారు.

### సంపాదన తప్ప అభివృద్ధి పట్టని జగన్: మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథరెడ్డి



జగన్ తన పార్టీ కార్యాలయంలలో కొందరిని ఏజెంట్లుగా పెట్టుకొని వారితో కలెక్షన్‌లు రాబడుతున్నారని టీడీపీలో చేరిన రాయచోటి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి బావమరిది ద్వారకానాథరెడ్డి అన్నారు. సంపాదనను అభివృద్ధి చేసుకుంటున్నారే తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదు. కార్యకర్తలకు, ప్రజలకు,అపాయింట్‌మెంట్ ఇవ్వడు. అనేక సంవత్సరాలపాటు రాజకీయాల్లో ఉన్నా సీఎం పేషీలోకి అడుగు పెట్టలేకపోయాను. జగన్ పేషీలో అడుగు పెట్టనిదే సంతోషంగా ఉంది. పచ్చచెండా కింద వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని ద్వారకానాథరెడ్డి అన్నారు.

# వైసీపీ సర్పంచ్‌లారా మాతో చేతులు కలపండి

## అచ్చెన్నాయుడు పిలుపు

అమరావతి, చైతన్యరథం: సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చి, పంచాయతీ రాజ్ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసిన జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, అందుకు వైసీపీ సర్పంచులంతా కదలి రావాలని, తమతో చేతులు కలపాలని టీడీపీరాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. బుధవారం మంగళగిరిలోని సికె కన్వెక్షన్ సెంటర్‌లో పంచాయతీతోనే ప్రగతి అనే రాష్ట్ర స్థాయిలో సదస్సులో ఆయన మాట్లాడాతూ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వేల కోట్ల నిధులను జగన్‌రెడ్డి ఒక గజదొంగ మాదిరి దోచుకెళ్లాడని, సర్పంచ్‌లు అప్పులు చేసి గ్రామాభివృద్ధి పనులు చేయాల్సి వస్తోందని అన్నారు. కానీ 2014-19 మధ్య కాలంలో సర్పంచ్‌లకు స్వర్ణయుగం లాంటిదని, గ్రామాల్లో రోడ్లు, మంచినీటి సదుపాయాలు, పారిశుద్ధ్యం, చెత్త నుండి సంపదను తయారు చేయడం ఇలా అనేక కార్యక్రమాలు సర్పంచ్‌ల ఆధ్వరంలో చంద్రబాబు ప్రభుత్వ హాయంలో నడిచాయని గుర్తు చేశారు. చంద్రబాబు మీటింగ్‌ల్లో పార్టీలకు అతీతంగా చంద్రబాబు సర్పంచ్‌లను తన పక్కనే కూర్చొచెట్టుకునేవాడని తెలిపారు. ప్రస్తుతం సర్పంచ్‌లకు విలువ లేదని, వారిని ఉత్సవ విగ్రహాలుగా మార్చారని అన్నారు. జగన్‌రెడ్డి నిర్ణయాలను వైసీపీ సర్పంచ్‌లే ఛీకొడుతున్నారని, సర్పంచ్‌లకు ఇంకా రెండేళ్ల సమయం మిగిలిఉందని,వారి భవిష్యత్ కోసం వైసీపీ సర్పంచ్‌లంతా టీడీపీతో చేతులు కలపాలని పిలుపునిచ్చారు.

### పంచాయతీలను ధ్వంసం చేసిన జగన్‌రెడ్డి : రాజేంద్ర ప్రసాద్

జగన్‌రెడ్డి తన పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేశాడని, పంచాయతీలకు ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయలేదని పంచాయతీరాజ్ ఛాంబర్స్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ "రాష్ట్రం ప్రభుత్వం ఇవ్వాల్సిన అన్ని రకాల నిధులను గత మూడు సంవత్సారలుగా ఇవ్వటం లేదు. అమ్మ పెట్టదు, అడుక్కోనివ్వదనే చందంగా ఉంది జగన్ రెడ్డి తీరు. రూ.8,600 కోట్లు జగన్ రడ్డి దొంగలించాడు. ఉపాధి హామీ నిధులను ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా, నారా లోకేష్ గారు మంత్రిగా ఉన్నప్పుడు మాకు రావాల్సిన అన్ని రకాల నిధులను ఇచ్చి గ్రామాల అభివృద్ధికి సహకరించారు. రాష్ట్రంలో కూలి పనిచేసుకొని బ్రతకటానికి కూడా పనులులేవు. దాదాపు రూ.24,000 కోట్ల ఉపాధి హామీ నిధులను దొంగలించాడు. రావాల్సిన బిల్లులు రాక సర్పంచ్‌లు ఆత్మాహత్య చేసుకుంటున్నారు. అధికార పార్టీనే దానికి ప్రేరేపిస్తుంది. రాజ్యాంగం ప్రకారం ఏ సంక్షేమమైనా గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో జరగాలి, కానీ జగన్ రెడ్డి జెడ్‌పీటీసీలకు, ఎంపీటిసిలకు, సర్పంచులకు సంబంధం లేకుండా వాలంటీర్లను పెట్టుకొని చేయించుకుంటున్నాడు. పంచాయితీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమైపోయింది. సర్పంచులను డమ్మీలను చేశాడు. సర్పంచులకు చంద్రబాబు న్యాయం చేశాడు. సర్పంచులకు చంద్రబాబు అధికారాలిచ్చారు. ఏ రోజు ఎప్పుడు ఏమడిగినా సరే చంద్రబాబు చేశారు. వేతనాలు పెంచింది చంద్రబాబు. వాలంటీర్ల కంటే మా వేతనాలు తక్కువ. వర్షంలో అర్ధరాత్రి ఓ సమస్యపై చంద్రబాబు ఇంటికి 500మంది సర్పంచులతో వెలితేఆయన బయటికి వచ్చి సమస్య పరిష్కారంచేశారు. అమెరికా అధ్యక్షుడు గేటు పట్టుకొని ఫొటో దిగాను కానీ జగన్‌రెడ్డి ఇంటి రోడ్డులో కూడా వెళ్ళకూడదని కండీషన్ పెట్టాడు. అధికా రమున్నా లేకున్నా చంద్రబాబుతోనే ఉన్నాం. ఏ పార్టీ చేయనన్ని పనులు చంద్రబాబు సర్పంచులకు చేశారు. అందరం కలిసి చంద్రబాబు గారిని ముఖ్యమంత్రిని చేయటానికి అహర్నిశలు కష్టపడుదాము. చంద్రబాబు రథ చక్రాలు వస్తున్నాయి వస్తున్నాయి. ఎవ్వరు భయపడకండి" అని పేర్కొన్నారు.





# నీ కుటుంబాన్ని వేరేవాళ్లు చీల్చారని నీ తల్లి, చెల్లితో చెప్పించగలవా

### జగన్‌కు కళా వెంకట్రావు సూటిప్రశ్న

అమరావతి: నీ కుటుంబాన్ని వేరేవాళ్లు చీల్చారని నీ తల్లి విజయమ్మ, చెల్లి షర్మిళతో చెప్పించగలవా అని జగన్‌రెడ్డికి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కిమిడి కళావెంకట్రావు సవాల్ విసిరారు. భార్య కుటుంబమే నీ కుటుంబం అన్నట్లుగా వ్యవహరిస్తూ దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి తీవ్ర అన్యాయంచేశావని ఒక ప్రకటనలో జగన్‌పై కళావెంకట్రావు విమర్శలు గుప్పించారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమంగా వేలకోట్లు సంపాదించావు. అవినీతి కేసుల్లో అరెస్టయి, జైలుకు వెళితే నీ తల్లి, నీ చెల్లి సహా కుటుంబమంతా పాదయాత్ర చేసి నీకు, నీ పార్టీకి అండగా నిలిస్తే అధికారం వచ్చాక చెల్లెలు షర్మిళను పట్టించుకోకుండా దూరంగా పెట్టావు. అధికారం మొత్తాన్ని భార్య తరపు బంధువులకు అప్పగించావు. న్యాయబద్ధంగా ఆస్తిలో వాటా ఇవ్వకుండా.. నీ చెల్లిని తెలంగాణలో రోడ్లపై తిరిగేలా చేశావు. మీ బాబాయ్‌ని అంతమొందించిన నీభార్య కుటుంబానికి కొమ్ము కాస్తున్నావు. మీ బాబాయ్ కుమార్తె..అల్లుడి పై అక్రమ కేసులు పెట్టావు. రాజశేఖర్ రెడ్డి భార్య ప్రస్తుతం ఎలా ఉందో ప్రజలంతా చూస్తున్నారని కళావెంకట్రావు వ్యాఖ్యానించారు.

## రాజమండ్రిలో అక్రమ ఇసుక తవ్వకాలపై హైకోర్టు సీరియస్



[illegible]

## ఎన్నికల కేసులో కోర్టుకు హాజరైన న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ



[illegible]

## సీఐడీ విచారణకు హాజరైన కొలికపూడి



[illegible]

# రసవత్తరంగా రెండో టెస్ట్

- తొలిరోజే కూలిన 23 వికెట్లు
- నిప్పులు చిమ్మిన సిరాజ్
- తొలి ఇన్నింగ్స్‌లో 55 పరుగులకే కుప్పకూలిన దక్షిణాఫ్రికా
- ఆ దేశ టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యల్ప స్కోర్



[illegible]

# వ్యూహం నిర్మాతకు చుక్కెదురు

### - సింగిల్ బెంచ్ వద్దే తేల్చుకోవాలన్న తెలంగాణ హైకోర్టు



[illegible]

# ఇరాన్‌లో జంట పేలుళ్లు 103 మందికి పైగా మృతి



[illegible]

# 9, 10 తేదీల్లో కేంద్ర ఎన్నికల బృందం పర్యటన

### సీఎస్, డీజీపీ, కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం - క్షేత్ర స్థాయిలో ఎన్నికల సన్నద్ధతపై పరిశీలన

[illegible]

# కలెక్టరేట్ల వద్ద అంగన్‌వాడీల బైఠాయింపు


ఒంగోలులో



అమరావతి

చైతన్యరథం: తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఏపీ వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన ఆందోళన రోజురోజుకూ ఉధృతమవుతోంది. తమ డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బుధవారం (23వ రోజు) కలెక్టరేట్ల ఎదుట బైఠాయించారు. ఈ నిరసన కార్యక్రమం పలుచోట్ల ఉద్రిక్తతకు దారి తీసింది. తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, శ్రీకాకుళం, కర్నూలు, గుంటూరులో పోలీసుల అడ్డంకులను దాటుకొని అంగన్వాడీలు కలెక్టరేట్ల వద్ద బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఐదో తేదీలోగా విధుల్లో చేరకపోతే అత్యావశ్యకమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్లు ఉత్తర్వులివ్వడం దుర్మార్గమని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు పెంచి గ్రాట్యుటీ అమలు చేయాలని కోరుతున్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**కాకినాడలో సీఎం పర్యటన.. రోడ్డుపై అంగన్వాడీల బైఠాయింపు**

కాకినాడ కలెక్టరేట్ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. నగరంలో బుధవారం సీఎం జగన్ బహిరంగ సభ నేపథ్యంలో అంగన్వాడీలు కలెక్టరేట్ వద్ద రోడ్డుపై బైఠాయించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 3 వేల మంది ఈ ఆందోళనలో పాల్గొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి గణేష్ సర్కిల్ వద్ద ఆందోళన చేస్తున్న వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం నుంచి చలో కలెక్టరేట్‌కు బయలుదేరిన వారిని పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం రాత్రే అంగన్వాడీ కార్యకర్తలు, సీఐటీయూ నేతలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. చలో కలెక్టరేట్ కార్యక్రమానికి వెళ్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ వాటిన్నింటినీ లెక్కచేయకుండా అంగన్వాడీలు కదంతొక్కారు.

**స్పృహ తప్పి పడిపోయిన మహిళ**

నిరసన కార్యక్రమం నేపథ్యంలో కొంతమంది అంగన్వాడీలు ముందుగానే విజయవాడకు వెళ్లి బంధువుల ఇళ్లలో ఉండాలనుకున్నారు. బుధవారం ఉదయం మిగిలిన అంగన్వాడీలు నందిగామ నుంచి విజయవాడకు వెళ్తుండగా పోలీసులు వారిని అడ్డుకొని స్టేషన్‌కు తరలించారు. దీంతో పోలీస్‌స్టేషన్ వద్దే వారు ఆందోళనకు దిగారు. ఆందోళనకారులను పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వెళ్లనీయకుండా ప్రధాన గేటును పోలీసులు మూసివేశారు. జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలకు చెందిన కార్యకర్తలను అదుపులోకి తీసుకొని పోలీసు వాహనాలు, ఆటోల్లో చిల్లకల్లులోని కళ్యాణ మండపానికి తరలించారు. ఈ క్రమంలో ఓ మహిళ స్పృహ తప్పి పడిపోవడంతో ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. చిల్లకల్లు మండల, కీసర టోల్ గేట్, గౌరవరం మార్గాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. వేలాది మంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ఖండించారు. న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయమని అడిగితే అరెస్టులు చేయడం గర్హనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.


అమలాపురంలో


గుంటూరులో










నెల్లూరులో


ఒంగోలులో

# వైకాపా పతనం ప్రారంభమైంది: మాజీమంత్రి ప్రత్తిపాటి



- చిలకలూరిపేట పట్టణ తెదేపా శ్రేణులతో ప్రత్తిపాటి సమీక్ష సమావేశం

**చిలకలూరిపేట (చైతన్యరథం):** రాష్ట్రంలో వైకాపా పతనం ప్రారంభమైందని, [illegible]

[illegible] రాని రోజు 2, 3, 6, 7, 8 వార్డుల [illegible] 4.6 ఏళ్లలో వైకాపా ప్రభుత్వం [illegible] ప్రత్తిపాటి.

## జి కొండూరులో పలువురు తెదేపా నేతలు, కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన దేవినేని



**జి కొండూరు (చైతన్యరథం):** [illegible]

# బీసీ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**-టీఎన్ఎస్ఎఫ్, జనసేన**

**తిరుపతి (చైతన్యరథం):** [illegible]



[illegible]

## సత్యవేడులో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

**సత్యవేడు (చైతన్యరథం):** [illegible]



# ఏం ఉద్ధరించారని సామాజిక బస్సుయాత్ర ?

- అధికార పక్షానికి ఒక న్యాయమా ?-
ప్రతిపక్షానికి ఒక న్యాయమా ?
- ప్రతిపక్షాలు 10 నో నిరసన తెలియజేస్తే కేసులు....అధికార పక్షం ఏకంగా నడి సెంటర్లో కొన్ని గంటలపాటు సభ నిర్వహిస్తే నో కేస్...
- ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి
- విదేశీ విద్యలో అంబేద్కర్ పేరు తొలగించి జగన్ విదేశీ విద్యగా మార్చి దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన జగన్ రెడ్డి

**రైల్వే కోడూరు (చైతన్యరథం):** [illegible]



[illegible] 16,800 [illegible]

[illegible]

# ఏపీలో ఆరోగ్యశ్రీని అనారోగ్య శ్రీగా చేసిన జగన్‌రెడ్డి

- వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి
- కేశినేని ఫౌండేషన్ ద్వారా శివనాథ్ (చిన్ని) సేవలు అభినందనీయం
- తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



మైలవరం (చైతన్యరథం): విజయవాడ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో కేశినేని శివనాథ్ ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడం సంతోషకరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం నాడు ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీ ... [illegible] ... 3,063 మంది పేద ప్రజలకు ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేయడం జరిగిందని ... [illegible] ... 11,000 మందికి పైగా వైద్య ... [illegible] ... 160 స్థానాల్లో తెలుగుదేశం జనసేన అభ్యర్థులు గెలిపించుకొని ... [illegible] ... పాల్గొన్నారు.

# జిల్లా రాజకీయాల్లో అనీల్ అట్టర్ ఫ్లాప్ ఎమ్మెల్యే..



- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): మాజీ మంత్రి, సిటీ ఎమ్మెల్యే అనిల్ ఒక అట్టర్ ఫ్లాప్ ఎమ్మెల్యే అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ... [illegible] ... పాల్గొన్నారు.

# అంగన్వాడీల అక్రమ అరెస్టులు జగన్ నియంతృత్వానికి నిదర్శనం



- మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య

నందిగామ (చైతన్యరథం): బుధవారం నాడు నందిగామ పట్టణం సీఎం కోర్టు పోలీస్ స్టేషన్ నందు అంగన్వాడీ మహిళల అక్రమ అరెస్టును పట్ల తెదేపా కౌన్సిలర్లు మరియు తెదేపా నేతలతో కలిసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య తీవ్రంగా ఖండించారు. ... [illegible] ... డిమాండ్ చేస్తున్నామన్నారు.

# పాతబస్తీలో నిర్లక్ష్యానికి గురవుతున్న వించిపేట : ఎం. ఎస్ బేగ్



విజయవాడ పశ్చిమ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయం పిలుపు మేరకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని ఆదేశాల మేరకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ నాయకులు ఎం.ఎస్ బేగ్ సారథ్యంలో ... [illegible] ... 200, 203, 205 లో ... [illegible] ... పాల్గొన్నారు.

# చంద్రబాబుని గెలిపిద్దాం భవిష్యత్తుని కాపాడుకుందాం

- నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలో 16 వ వార్డు ... [illegible] ... తాతయ్య 16వ వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి "మేనిఫెస్టో లోని" అంశాలను ప్రజలకు వివరించి వారికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ... [illegible] ... పాల్గొన్నారు.

